క్లుప్తంగా

వేగంగా డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు



నస్రుల్లాబాద్: డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అందుకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి ఎంతో ఉందని ఎంపీపీ పాల్త్య విఠల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించారు. ఆయన వెంట బీఆర్ఎస్ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వైజాగ్ షిప్‌యార్డ్ సందర్శన



భిక్కనూరు: విశాఖపట్నంలో ఉన్న హిందుస్తాన్ షిప్ యార్డును భిక్కనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం సందర్శించారు. షిప్ యార్డు మేనేజర్ శ్యాంసుందర్ యార్డు పని తీరు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారని ఉపాధ్యాయులు తెలిపారు. వారి వెంట ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, రమణ, ఊర్మిళ, సునీత, సుష్మ, మంజూష ఉన్నారు.

కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలి



లింగంపేట: కబ్జాకు గురైన మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమిని స్వాధీనం చేసుకోవాలని కళాశాల పూర్వ విద్యార్థులు న్యాయవాది నారాయణ, వార్డు సభ్యుడు రాజారాం రమేశ్, చిలుక శ్రీనివాస్, నరేష్, లక్ష్మణ్, శరత్ డిమాండ్ చేశారు. కబ్జాకు గురైన స్థలాన్ని ఆదివారం వారు అనంతరం తహసీల్దార్ మారుతి, డీఎస్పీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. అనుమతిలేకుండా చేపడుతున్న నిర్మాణాలను అడ్డుకోవాలని కోరారు.

టీచర్లకు సన్మానం



నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలె జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఏఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు అయ్యాల సంతోష్, కార్యదర్శి రాజశేఖర్, కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



కామారెడ్డి క్రైం: మండలంలోని గర్గుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గొల్ల మల్లయ్య మృతి చెందగా పార్టీ తరపున మంజూరైన రూ. 2 లక్షల బీమా చెక్కును ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం మృతుడి భార్య శివవ్వకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ ముజీబొద్దీన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పున్న రాజేశ్వర్, ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అంజద్‌ఖాన్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, సంగిమోహన్, బల్వంత్‌రావు, రవితేజగౌడ్ పాల్గొన్నారు.



పిట్లం: లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేష్, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కరీం తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కులు..

నిజాంసాగర్(జుక్కల్): మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తారని ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి తెలిపారు.

వేప చెట్లకు తెగులు

- జిల్లా వ్యాప్తంగా ఎండిపోతున్న చెట్లు
- ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై తీవ్ర ప్రభావం



మాచారెడ్డి మండలం ఫరీద్‌పేటలో..



బీబీపేటలో పూర్తిగా ఎండిపోయిన వేప చెట్లు

బీబీపేట: ఔషధాల తయారీలో ఉపయోగించే వేప చెట్లకు తెగులు సోకి నిలువునా ఎండిపోతున్నాయి. మనిషికి కావాల్సిన స్వచ్ఛమైన గాలిని అందించే వేప చెట్లు వైరస్ బారిన పడ్డాయి. తెగులుతో ఆకులు, చిన్న చిన్న కొమ్మలు ఎండి కింద పడిపోతున్నాయి. వైరస్ తీవ్రత ఎక్కువ ఉన్న చెట్లు తిరిగి కోలుకోలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్లుగా వైరస్ ఉధృతి అయినప్పటికీ పరిశోధనలు జరిపి వాటిని రక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నిత్యం కళకళలాడే వేప చెట్లు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసిన ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. చిన్న పిల్లలకు అమ్మవారు పోస్తే నయం చేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వేప ఆకులు వాడటం ఆనవాయితీగా వస్తోంది. దీనికి తోడు పల్లెల్లో ఎక్కువ మంది ఇప్పటికీ పళ్లు తోముకునేందుకు వేప పుల్లను వాడుతుంటారు. వేప పుల్లతో పళ్లు తోముకుంటే సగం రోగాలు దరి చేయనీయవని పలువురి నమ్మకం. అలాంటి చెట్లకే వైరస్ సోకి పూర్తిగా ఎండిపోతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి తెగులు నివారణకు అవసరమైన చర్యలు తీసుకొని వేప చెట్లను రక్షించాలని కోరుతున్నారు.



బీబీపేట మండలం తుజాల్‌పూర్‌లో..



రాంపూర్ వద్ద ఎండిన వేప చెట్టు

సీసీ కెమెరాలతో చోరీల నియంత్రణ

నిజాంసాగర్(జుక్కల్): సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల చోరీలు, ఇతర నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు దోహదపడుతాయని ముగ్దుంపూర్ గ్రామ సర్పంచ్ బీమన్‌పల్లి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ముగ్దుంపూర్ పంచాయతీ సాతెల్లి కాలనీ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శీలం. సాయులు, భానుప్రసాద్, సిద్దాగౌడ్, మల్లయ్య, ప్రవీణ్, విఠల్, సాయులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సర్పంచ్

పోరుయాత్ర ముగింపు సభకు తరలిన నేతలు



సభకు తరలివెళ్తున్న బీసీ విద్యార్థి సంఘం నేతలు

కామారెడ్డి టౌన్: హైదరాబాద్‌లో జరగనున్న బీసీ పోరుయాత్ర ముగింపు సభకు కామారెడ్డి నుంచి బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఆదివారం తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, నాయకులు సామ శివరాములు, ఐరేని సందీప్, నాగరాజుగౌడ్, మోహనాచారి పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు



మాట్లాడుతున్న ఎంపీపీ పాల్త్య విఠల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్

నస్రుల్లాబాద్: మండలంలో పలు గ్రామాలకు చెందిన రోడ్లను డబుల్ రోడ్లుగా మార్పు చేసేందుకు నిధులు మంజూరైనట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. అంకోల్, హాజీపూర్ గ్రామానికి రూ.5.90 కోట్లు, దుర్కి నుంచి బీర్కూర్ మండల కేంద్రానికి రోడ్డు అభివృద్ధికి రూ.13 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. బాన్సువాడ నుంచి వెళ్లే జాతీయ రహదారి అటవీ ప్రాంతం నుంచి వేసేలా చర్యలు తీసుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందవని భావించి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి దుర్కి, నెమ్లి, కామిశెట్టి పల్లి, నస్రుల్లాబాద్ గ్రామాల మీదుగా రోడ్డు వేసేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. వీటి కారణంగా ఆయా ప్రాంతాల్లోని భూముల విలువ భారీగా పెరిగాయన్నారు. సమావేశంలో ఎంపీపీ పాల్త్య విఠల్, జిల్లా కో ఆప్షన్ మాజీద్ ఖాన్, నాయకులు ప్రతాప్ సింగ్, సాయిలు యాదవ్, మహేష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదగాలి



కామారెడ్డి టౌన్: ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌ను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియా, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు గెరిగంటి లక్ష్మీనారాయణ, నాయకులు కాళ్ల గంగరాజు, నీలకంఠం, నర్సింలు, రాజు, దుబ్బాక ప్రసాద్ తదితరులున్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

భిక్కనూరు: మండలంలోని క్యాసంపల్లి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు కోడిప్యాక అంజనేయులు, శనిశెట్టి రాజలింగం, కల్లూరి సిద్ధరాములు, తమ్మలి సాయికుమార్, ముదాం అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పనులకు పంచాయతీ వాహనాలు

పెద్దకొడపగల్: మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు సంబంధించిన వాహనాలను ప్రైవేట్ పనులకు వినియోగిస్తున్నారు. పంచాయతీ పనులకు మాత్రమే ట్రాక్టర్లు వినియోగించాల్సి ఉన్నా సర్పంచ్‌లు, కార్యదర్శులు వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రైవేట్ పనులకు వాడుతున్నారు. మండలంలోని పోచారం గ్రామ పంచాయితీ ట్రాక్టర్ తలబ్ తండా గేటు వద్ద సెంట్రింగ్ కట్టెలు తీసుకెళ్తూ కన్పించింది. మరికొన్ని పంచాయతీల్లో ధాన్యం, వరి గడ్డి రవాణాకు సైతం పంచాయతీలకు సంబంధించిన ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. ఈ విషయమై ఎంపీవో సూర్యకాంత్‌ను ఫోన్‌లో సంప్రదించగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



సెంట్రింగ్ పనులకు వినియోగించే కట్టెలను తీసుకెళ్తున్న పోచారం పంచాయతీ ట్రాక్టర్

క్రీడలు ఎంతో అవసరం

నిజాంసాగర్(జుక్కల్): మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని సీడీసీ చైర్మన్ గంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొమలంచ గ్రామంలో మత్తడిపోచమ్మ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీసేందుకు క్రీడలు అవసరమన్నారు. పోటీల్లో 25 టీమ్‌లు పాల్గొంటాయని వెల్లడించారు. విన్నర్‌కు రూ.15 వేలు, రన్నర్‌కు రూ.8 వేలు నగదు బహుమతి అందజేయనున్నట్లు నిర్వాహకులు సాదుల ప్రవీణ్, కిరణ్‌గౌడ్, రాజా గౌడ్ తదితరులు తెలిపారు.

వచ్చే నెలలో కబడ్డీ పోటీలు

బాన్సువాడ టౌన్: వచ్చే నెల 3 నుంచి 5వ తేదీ వరకు బాన్సువాడలో నిర్వహించే ప్రోకబడ్డీ పోటీలను క్రీడాకారులకు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ సూచించారు. ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియంను ఆయన సందర్శించారు. ఉమ్మడి జిల్లాల నుంచి 16 జట్లు పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30 వేలు, రెండో స్థానం సాధించిన జట్టుకు రూ.20 వేలు, మూడవ స్థానం సాధించిన జట్టుకు రూ.10 వేల నగదుతో పాటు ట్రోఫీలను అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రతిభా కనబర్చిన రైడర్, ఆల్ రౌండర్, డిఫెండర్లకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు కృష్ణారెడ్డి, పిట్ల శ్రీధర్, నాయకులు ఏజాస్, బాబా, యూనుస్ తదితరులు ఉన్నారు.



స్టేడియాన్ని పరిశీలిస్తున్న గంగాధర్

అస్తవ్యస్తంగా పారిశుధ్యం



శివాపూర్‌లో రోడ్డుపైనే మురుగు నీరు



టికారం తండాలో..

- పట్టించుకోని అధికారులు

పెద్దకొడప్‌గల్: మండలంలోని పలు గ్రామాల్లో సరైన డ్రైనేజీలు లేక పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. టికారం తండా, శివాపూర్ గ్రామాల్లో మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. రోడ్లపై మురుగునీరు చేరడంతో దోమలకు నిలయాలుగా మారాయి. పంచాయతీ పాలకవర్గం, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునేవారే కరువయ్యారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల వ్యాప్తి కారణంగా జ్వరాలు వ్యాపిస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. అక్కడక్కడ డ్రైనేజీలు ఏర్పాటు చేసినా వాటిలో పేరుకుపోయిన చెత్తాచెదారం తీయడం లేదు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని పంచాయతీ పాలకవర్గాలు ప్రచారం చేయడం మినహా ఆచరణలో అమలు చేయడం లేదు. పాలకులు స్పందించి డ్రైనేజీలు నిర్మించాలని ఆయా గ్రామాలకు చెందినవారు కోరుతున్నారు. కాలువలు లేకపోవడంతో నీరు బయటకు వెళ్లే అవకాశం లేకుండా పోతోంది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కామారెడ్డి టౌన్: పట్టణంలోని వివేకానంద పాఠశాలకు చెందిన 1997–98లో పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని పాత వివేకానంద పాఠశాలలో భవనంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అప్పట్లో వారికి చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి సత్కరించారు. కార్యక్రమంలో 12 మంది అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న 1997-98 పదో తరగతి బ్యాచ్‌కు చెందినవారు

కార్యవర్గం ఎన్నిక

■ మున్నూరుకాపు యువక మండలి..



కామారెడ్డి అర్బన్: దేవునిపల్లి మున్నూరుకాపు యువక మండలి అధ్యక్షుడిగా ద్యావరి నరేష్, ఉపాధ్యక్షుడిగా కాసర్ల రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్, ఉపకార్యదర్శి కాసర్ల నర్సింలు, కోశాధికారిగా రవికుమార్ ఎన్నికయ్యారు.

■ మల్లికార్జున సిండికేట్..



దేవునిపల్లి శ్రీమల్లికార్జున సిండికేట్ అధ్యక్షుడిగా మర్కంటి స్వామి, కోశాధికారిగా బుల్లె శ్రీశైలం ఎన్నికయ్యారు.

■ టగ్‌ఆఫ్ వార్..



దోమకొండ: జిల్లా టగ్‌ఆఫ్ వార్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా నయాబ్ రసూల్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహారెడ్డి, సహాయ కార్యదర్శులుగా సంజీవ్‌రెడ్డి, వీరా, కోశాధికారిగా రాజేందర్, సభ్యులుగా సచిన్‌గౌడ్, అనిల్‌కుమార్, దనాజి, సౌందర్య ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా ఆయూ ఖాన్ వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మానందం, ఆర్గనైజింగ్ కార్యదర్శి జానకిరామ్, ఉపాధ్యక్షుడు ఈగ లింగారెడ్డి పాల్గొన్నారు.

■ ముదిరాజ్ సంఘం..



కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి –2 తర్ఫ ముదిరాజ్ సంఘం ఎన్నికలు ఆదివారం స్థానిక బీరప్ప ఆలయం వద్ద నిర్వహించారు. అధ్యక్షుడుగా తూర్పు నర్సింలు, ఉపాధ్యక్షుడిగా నీల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీకాంత్, కోశాధికారులుగా భూమ శ్రీశైలం, దారబోయిన నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా నర్సింలు, నాగరాజు, సాయిలు, యాదగిరి, కృష్ణమూర్తి, నవీన్, రాజశేఖర్, వెంకటేశం, సత్యం ఎన్నికయ్యారు.

■ పద్మశాలి సంఘం..

సదాశివనగర్: మండలంలోని సదాశివనగర్ పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చౌకి నాగరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీరాం పెద్ద నర్సింలు, మామిడాల వాసు, కార్యదర్శిగా బండ్ల గణేష్, కోశాధికారిగా కావేరి నారాయణ ఎన్నికయ్యారు. సలహాదారులుగా కావురి రాములు, శ్రీరాం చిన్ననర్సింలు, చౌకి కిషన్, కుందెన ప్రవీణ్, బండ్ల శంకర్, బిట్ల రాందాస్, వంగరి గణేష్, సామల నవీన్, అంకం సంఘమేశ్వర్, కలకుంట్ల శ్రీహరిని ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు శంకర్ తెలిపారు.

సంక్షిప్తం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కామారెడ్డి అర్బన్: కాకతీయ నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా సోమవారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు హౌసింగ్ బోర్డు కాలనీలు, దేవునిపల్లి, విద్యానగర్, కాకతీయనగర్, నర్సన్నపల్లి, చిన్నమల్లారెడ్డి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుందని డీఈ సాలియా నాయక్ తెలిపారు.

వన నర్సరీ పనుల పరిశీలన

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని గాలీపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వన నర్సరీ పనులను ఆదివారం సర్పంచ్ లక్ష్మారెడ్డి పరిశీలించారు. పంచాయతీలో పదివేల మొక్కలు సంరక్షణ కోసం వన నర్సరీని సిద్ధం చేయాలని ఉపాధి కూలీలకు సూచించారు.

మేకలు మొక్కలను మేశాయని..

ఎల్లారెడ్డి: పట్టణంలోని రాశి వనంలో మేస్తున్న మేకలను సిబ్బంది పట్టుకొని మున్సిపల్ కార్యాలయానికి తరలించినట్లు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదివారం తెలిపారు. మేకల యజమానులకు జరిమానా విధిస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

భిక్కనూరు: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్ కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్త రోజూ రెండు గంటల పాటు పార్టీ అభివృద్ధికి కష్టపడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్‌రెడ్డి, నాయకులు సిద్ధగౌడ్, కోటని స్వామి, మద్దురి రవి, అశోక్, ద్యాగల కిరన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తాడ్వాయి: మండలంలోని కామారెడ్డి-ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాల్లేని, హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముదిరాజ్ జెండా ఆవిష్కరణ

నాగిరెడ్డిపేట: మండలంలోని మేజర్‌వాడిలో ఆదివారం ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిద్ధయ్య, గోపాల్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలి

కామారెడ్డి టౌన్: మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కౌన్సిలర్లకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

ఆర్థిక సహాయం

మాచారెడ్డి: రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన అక్కాపూర్‌కు చెందిన సూరారం రాజేందర్ కుటుంబ సభ్యులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేతలు పరామర్శించారు. తక్షణ సహాయంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ తరపున రూ. 10వేలు, సీనియర్ నాయకుడు లక్ష్మారెడ్డి రూ. 10 వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

రేపు వాలీబాల్ టోర్నమెంట్

నిజాంసాగర్(జుక్కల్): యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జుక్కల్ మండల కేంద్రం లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జుక్కల్ ఉప సర్పంచ్ బానుగౌడ్ తెలిపారు.